క్లుప్తంగా

రెడ్‌క్రాస్ కార్యదర్శికి పరామర్శ

ఖమ్మంమామిళ్లగూడెం: రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి గుడిమళ్ల సూర్యప్రకాశరావు తల్లి నాగలక్ష్మి సోమవారం మృతి చెందగా పలువురు నివాళులర్పించారు. రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ వి.చంద్రమోహన్, వైస్ చైర్మన్ ఆర్.రవీందర్‌రావు, రాష్ట్ర ప్రతినిధి సాధినేని జనార్దన్‌రావు తదితరులు ఆమె మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబీకులను పరామర్శించారు. సంస్థ సభ్యులు గజేంద్రుల నాగేశ్వరరావు, ఆంజనేయులు, వీరభద్రం, సత్యనారాయణరెడ్డి, జిల్లా వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

నేడు పశువులకు టీకాలు

రఘునాథపాలెం: మండలంలోని కోయచలకలో మంగళవారం పశువులకు గాలి కుంటు టీకాలు వేయనున్నామని వెటర్నరీ జూనియర్ ఆఫీసర్ డీవీ సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం టీకాలు వేయడం ప్రారంభిస్తామని, పశువుల పెంపకందారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అనారోగ్య టీచర్లకు మినహాయింపునివ్వాలి

ఖమ్మంసహకారనగర్: లోక్‌సభ ఎన్నికల సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని పీఆర్‌టీయూ తెలంగాణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మినేని అనిల్‌కుమార్ కోరారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన పలువురితో కలిసి కలెక్టర్ గౌతమ్‌కు వినతిపత్రం అందజేశారు.

త్రివేణి స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ఖమ్మంసహకారనగర్: ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ సంస్థ నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో మ్యాథ్స్, సైన్స్ విభాగాల్లో తమ విద్యార్థులు ప్రతిభ కనబర్చారని త్రివేణి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. సోమవారం ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మురళీకృష్ణ, స్వప్న, ముస్తఫా, అశోక్, చార్లెస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మిర్చి కొనుగోలు చేయాలి

ఖమ్మంసహకారనగర్: ముదిగొండలోని చైనా మిర్చి ఫ్యాక్టరీ యాజమాన్యం జిల్లాలోని రైతుల నుంచి మిర్చి కొనుగోలు చేసేలా చూడాలని కలెక్టరేట్ అధికారులకు సోమవారం విన్నవించినట్లు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు తెలిపారు. కార్యక్రమంలో మాదినేని రమేశ్, ప్రసాద్, మీరా, చలపతిరావు పాల్గొన్నారు.

ప్రతిష్ఠాపనోత్సవాలు షురూ

కామేపల్లి: ఊట్కూర్ గ్రామంలో శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రతిష్ఠాపన మహోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. తీర్థం రామకృష్ణశర్మ, తుంగతుర్తి వీరభద్రప్రసాద్‌శర్మ, రామకృష్ణశర్మ నేతృత్వంలో ప్రత్యేక పూజలు కొనసాగాయి.

కేసు నమోదు

నేలకొండపల్లి: మండలంలోని చెరువుమాధారానికి చెందిన రాజేశ్‌ను కత్తితో పొడిచిన నరసింహారావుపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆదివారం రాత్రి జరిగిన వివాదంలో రాజేశ్‌పై నర్సింహారావు యత్నాయత్నానికి పాల్పడ్డాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు నర్సింహారావుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ నాగరాజు సోమవారం తెలిపారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ఓం భీం బుష్
వినోద	టిల్లు స్క్వేర్
సాయిరాం	గాడ్జిల్లా
ఆదిత్య	రజాకార్
శ్రీనివాస	టిల్లు స్క్వేర్
సుందర్	ది గోట్ లైఫ్

- ఖమ్మంవ్యవసాయం

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	23	బచ్చలికూర	5
వంకాయ	16		20
బెండకాయ	16	పాలకూర	2
పచ్చిమిర్చి	36		10
కాకర	40	చుక్కకూర	2
క్యాప్సికం	70		10
బీర	46	తోటకూర	2
దొండ	26		10
పొట్లకాయ	30	గోంగూర	2
చిక్కుడు	100		10
గోరుచిక్కుడు	40	మెంతికూర	3
క్యాబేజీ	26		20
క్యాలీఫ్లవర్	20	కొత్తిమీర	1
ఆలుగడ్డ	34		30
చామగడ్డ	50	పుదీన	1
క్యారెట్	36		20
బీన్స్	46	-ఖమ్మం వ్యవసాయం	

ఖాళీ స్థలం కనిపిస్తే చాలు..

రోడ్ల వెంట యథేచ్ఛగా భవన నిర్మాణ వ్యర్థాల డంప్

- డంపింగ్‌యార్డ్‌లో స్థలం కేటాయించినా తరలించని వైనం
- వ్యర్థాలతో ప్రజల తీవ్ర ఇబ్బందులు
- పట్టించుకోని కేఎంసీ అధికారులు



బ్యాంక్ కాలనీలో రోడ్డు వెంట పోసిన వ్యర్థాలు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో పలు కాలనీల్లో పాత భవనాలను తొలగించి కొత్త భవనాల నిర్మాణ పనులు ఎక్కువగా జరుగుతున్నాయి. భవనాల నిర్మాణ సమయంలో పాత భవనాలకు సంబంధించిన వ్యర్థాలను నిర్దేశించిన ప్రాంతానికి తరలించడం, కేఎంసీ అధికారులకు చెప్పి అప్పగించడం వంటివి చేయాలి. కానీ, నగరంలో అది జరగడం లేదు. ఇటీవలి కాలంలో నిర్మాణాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో ఆయా నిర్మాణాల నుంచి వచ్చిన వ్యర్థాలను యజమానులు బయటకు తరలించకుండా అక్కడే పక్కన ఉన్న ఖాళీ స్థలాల్లో, రోడ్ల వెంట పోస్తున్నారు. దీనివల్ల వ్యర్థాల దిబ్బలు ఏర్పడుతున్నాయి. పక్కన ఉన్న వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పట్టించుకోని యంత్రాంగం..

భవన నిర్మాణ వ్యర్థాలు ఎక్కడ పడితే అక్కడ పడేసేందుకు అనుమతి లేదు. ఈ వ్యర్థాలను కార్పొరేషన్ అధికారులు సూచించిన ప్రాంతాల్లో మాత్రమే పోయాలి. అయితే నగరంలోని పలు డివిజన్లలో భవన నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో అక్కడ వ్యర్థాలను పక్కనే ఉన్న రోడ్ల వెంట పోస్తున్నారు. వ్యర్థాలను రోడ్ల వెంట, ఖాళీ స్థలాల్లో పోయకుండా పర్యవేక్షించాల్సిన క్షేత్రస్థాయి సిబ్బంది, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు పట్టించుకోవడం లేదు. తమ కళ్ల ముందే ఈ వ్యర్థాలను రోడ్ల వెంట పోస్తున్నా అడ్డు చెప్పకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎవరైనా ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. అధికారులు స్పందించి భవన వ్యర్థాలను రోడ్ల వెంట పోయకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

డంపింగ్‌యార్డులో ప్రత్యేక స్థలం..

భవన నిర్మాణ వ్యర్థాలు డంప్ చేసేందుకు కార్పొరేషన్ అధికారులు డంపింగ్‌యార్డులో స్థలాన్ని కేటాయించారు. యజమానులు ఈ వ్యర్థాలను నేరుగా అధికారులకు సూచించి డంపింగ్ యార్డుకు తరలించి అక్కడ కేటాయించిన స్థలంలో పోసే అవకాశం కల్పించారు. వ్యర్థాలను తరలించలేని వారు ఉంటే కార్పొరేషన్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతోపాటు తగిన ఫీజు కార్పొరేషన్‌కు చెల్లించినట్లయితే శానిటేషన్ సిబ్బంది ఈ వ్యర్థాలను డంపింగ్ యార్డుకు తరలిస్తారు. అధికారులు ఈ వెసులుబాటు కల్పించినప్పటికీ క్షేత్రస్థాయిలో యజమానులకు అవగాహన లేక, సిబ్బంది పట్టించుకోకపోవడంతో ఖాళీ స్థలాల్లోనే వీటిని పోస్తున్నారు. ఇప్పటికైనా క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన కల్పించి వ్యర్థాలను రోడ్ల వెంట పోయకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

> **రోడ్ల వెంట వ్యర్థాలు పడేస్తే జరిమానా..**
>
> రోడ్ల వెంట భవన నిర్మాణ వ్యర్థాలు పోసిన వారికి జరిమానా వేస్తాం. భవన నిర్మాణ వ్యర్థాలను అందుకు కేటాయించిన డంపింగ్‌యార్డులో పడేయాలి. అలా తరలించుకోలేని పరిస్థితుల్లో ఉంటే కేఎంసీకి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు సమాచారం ఇస్తే ఫీజు కట్టించుకుని వ్యర్థాలను తరలిస్తాం.
>
> ఎం.శ్రీనివాస్, ఏఈ, ఎన్విరాన్‌మెంట్, కేఎంసీ

బీజేపీలో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

ఖమ్మంమామిళ్లగూడెం: మరోసారి కూడా నరేంద్రమోదీ ప్రధాని కావటం ఖాయమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, ఖమ్మం బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు అన్నారు. సోమవారం జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవి ఆధ్వర్యంలో ఖమ్మంరూరల్ మండలం కస్నాతండాకు చెందిన తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి అజ్మీరా కిషన్‌నాయక్, బానోతు వీరన్ననాయక్, అజ్మీరా వెంకటయ్యనాయక్ బీజేపీలో చేరారు. కార్యక్రమంలో శ్యామ్‌రాథోడ్, భాన్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల సమస్యల పరిష్కారానికి కృషి

బీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వినోద్‌రావు తెలిపారు. ఖమ్మంలో జరిగిన బీసీ కుల సంఘాల ఐక్యవేదిక సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజిక న్యాయం బీజేపీతోనే సాధ్యమవుతుందని, రానున్న ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. సమావేశంలో ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్టల వెంకటనర్సయ్య, జిల్లా అధ్యక్షుడు రేఖ వెంకటసత్యనారాయణ యాదవ్‌తో పాటు అంకతి పాపారావు, నర్సింహారావుగౌడ్, మేకల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గెలిచిన నేరేళ్ల శ్రీనివాస్‌ను వినోద్‌రావు సన్మానించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణతో పాటు నున్నా రవి, భద్రం, రాజేశ్‌గుప్తా, లక్ష్మీనారాయణగుప్తా పాల్గొన్నారు.

ఎస్‌బీఐటీలో ముగిసిన వర్క్‌షాప్



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న కృష్ణ

ఖమ్మంసహకారనగర్: ప్రస్తుతం విద్యార్థుల ఆలోచనలే భవిష్యత్‌ను నిర్ణయిస్తాయని ఎస్‌బీఐటీ చైర్మన్ గుండాల కృష్ణ పేర్కొన్నారు. ఐదు రోజులుగా నిర్వహిస్తున్న ఐడియాథాన్ వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా.. కృష్ణ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు వినూత్న ఆలోచనలు చేయాలన్నారు. ఆర్‌డీఐఓ సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించామని, తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ జి.ధాత్రి, అకడమిక్ డైరెక్టర్లు గంధం శ్రీనివాసరావు, శివప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, రవీంద్రబాబు, ఆర్‌డీఐఓ బాధ్యులు కార్తీక్, శ్రీకాంత్, కళాశాల ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీజే ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



మాట్లాడుతున్న తుమ్మల యుగంధర్

ఖమ్మంమామిళ్లగూడెం: రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఎంపీజే జిల్లా అధ్యక్షుడు ఖాసీం ఆధ్వర్యంలో అజీజ్‌గల్లీలోని జేఐహెచ్ కార్యాలయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు తుమ్మల యుగంధర్, నగర అధ్యక్షుడు ఎండీ జావిద్, ఎంపీజే నాయకులు సాదిక్‌అహ్మద్, ఖమ్మం పౌర సమితి అధ్యక్షుడు డాక్టర్ పులిపాటి ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో అష్రిఫ్, లింగాల రవికుమార్, భద్రూనాయక్, అశ్రిన్, అజీజ్, గఫార్, రఫీక్ పాషా, జిలానీ, భద్రయ్య, వెంకన్న, శ్రీనివాస్, రమేశ్, వేణు, హుస్సేన్‌మియా, నాగుల్‌మీరా, గౌస్, రహమాన్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ కిట్ల పంపిణీ

దివంగత ఎండీ ఇబ్రహీం జ్ఞాపకార్థం వారి తనయులు గల్ఫ్ ఎన్ఆర్ఐ ఆధ్వర్యంలో రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎండీ యూసుఫ్ సాహెబ్, ఎండీ యాసిన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, పీటర్‌నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మంలో రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ లకావత్ పీటర్‌నాయక్, జానీపాషా, భూక్యా ఉపేందర్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలు, తిప్పారెడ్డిగూడెం, హైదర్‌సాయిపేట విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో మంగళవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ మరమ్మతుల నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని మండల విద్యుత్‌శాఖ ఏఈ రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలైన పిండిప్రోలు, ఎదుల్లచెరువు, తిమ్మక్కపేట, తాళ్లచెరువు, తెట్టెలపాడు, గోపాలపురం, తిప్పారెడ్డిగూడెం, హైదర్‌సాయిపేట, పడమటితండా తదితర గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఆయా గ్రామాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

'నవోదయ' ఫలితాల్లో సత్తా



ధరావత్ జస్వంత్

కామేపల్లి: స్థానిక గీతాంజలి స్కూల్‌లో చదువుతున్న గోపాలపురానికి చెందిన ధరావత్ జస్వంత్ పాలేరు నవోదయ విద్యాలయంలో సీటు సాధించాడు. విద్యార్థిని సోమవారం కరస్పాండెంట్ అమిరినేని దయానంద్, ఉపాధ్యాయులు అభినందించారు.

కూసుమంచి: నవోదయ ఆరో తరగతి ప్రవేశ ఫలితాల్లో కూసుమంచిలోని చరణ్ కోచింగ్ సెంటర్‌కు చెందిన 18 మంది విద్యార్థులు అర్హత సాధించారని నిర్వాహకుడు బి.భద్రం సోమవారం తెలిపారు. ఫలితాల సాధనకు సహకరించిన ఉపాధ్యాయులు రాధిక, కిరణ్, భవాని, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

టీజీపీఏ మండల అధ్యక్షుడిగా శ్రీనాథ్



యాతాకుల శ్రీనాథ్

నేలకొండపల్లి: తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ (టీజీపీఏ) మండల కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఇన్‌చార్జ్ లోకేశ్ ఆధ్వర్యాన ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా యాతాకుల శ్రీనాథ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె.వీరబాబు, ప్రధాన కార్యదర్శిగా భూక్యా సుధాకర్, ఉపాధ్యక్షులుగా చిర్రా భాగ్యమ్మ, చేకూరి పుల్లయ్య, కోశాధికారిగా మల్లెల లాలు, జాయింట్ సెక్రటరీలుగా చేకూరి జ్యోతి, చిలకల లింగయ్యను ఎన్నుకున్నట్లు బాధ్యులు వెల్లడించారు.

గురుకులంలో పరిశీలన

స్థానిక గురుకుల బాలికల పాఠశాలను టీజీపీఏ మండల కమిటీ సోమవారం సందర్శించింది. విద్యార్థులకు అందిస్తున్న భోజనాలు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా టీజీపీఏ మండల అధ్యక్షుడు యాతాకుల శ్రీనాథ్ మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరిగినందున విద్యార్థులకు సాయంత్రం మజ్జిగ అందించాలని కోరారు.

సామేలు అరెస్టు సరికాదు..



మాట్లాడుతున్న మద్దిశెట్టి అజయ్

ఖమ్మంమామిళ్లగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మద్దిశెట్టి సామేలుపై కేసు పెట్టి, అరెస్టు చేయటం సరికాదని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర సమన్వయకర్త మద్దిశెట్టి అజయ్ అన్నారు. సోమవారం ఆయన ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. సత్తుపల్లి నియోజకవర్గం బుగ్గపాడులో జరిగిన గిరిజనుల పోడు భూముల గొడవలో ఏమాత్రం సంబంధం లేని మద్దిశెట్టి సామేలును ఫారెస్టు అధికారుల చేత ఫిర్యాదు చేయించి అరెస్టు చేశారని ఆరోపించారు. విచారణ కమిటీ ఏర్పాటు చేసి, నిజాలు వెలికి తీయాలని కోరారు.

నూతన వధూవరులకు శుభాకాంక్షలు

తిరుమలాయపాలెం: మండలంలోని అజ్మీరా తండాలో భూక్యా లచ్చిరామ్ కుమారుడి వివాహ కార్యక్రమానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉన్నం రాజశేఖర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తికి తీవ్రగాయాలు

కామేపల్లి: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. మద్దిగూడెం స్టేజీ సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి పల్టీ కొట్టింది. ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడగా.. 108 వాహనంలో ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన వ్యక్తి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పువ్వాడనగర్‌లో సమస్యలు పరిష్కరించాలి



కూల్చివేసిన ఇళ్లను పరిశీలిస్తున్న నాయకులు

రఘునాథపాలెం: మండలంలోని పువ్వాడనగర్‌కాలనీలో సమస్యలు పరిష్కరించడంతో పాటు ప్లాట్లు ఆక్రమించి అమ్ముకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని, పట్టాలు అందుకున్న పేదలందరికీ ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేయాలని సీపీఎం నాయకులు కోరారు. ఇటీవల కాలనీలో రెవెన్యూ అధికారులు కూల్చివేసిన ఇళ్లను సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలు తెలుసుకున్నాక వారు మాట్లాడారు. సీపీఎం పోరాటాల ఫలితంగానే పువ్వాడనగర్‌లో పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేశారన్నారు. నేటికీ వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. అలాగే, పేదలకు ఇచ్చిన ప్లాట్లను లాక్కుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలే తప్ప పేదల ఇళ్లను అక్రమంగా కూల్చివేయడం సరికాదన్నారు. సీపీఎం నాయకులు యర్రా శ్రీకాంత్, ఎస్.నవీన్‌రెడ్డి, ఎస్కే సైదులు, కూచిపూడి నరేశ్, షేక్ నాగుల్‌మీరా, రాంబాబు, భాస్కర్, సుభాని, ఉస్మాన్, కె.శ్రీను, పుష్పవతి, అన్వర్, రాందాస్, సుభద్ర, లక్ష్మణ్, వీరభద్రాచారి, నాగేందర్‌సింగ్, మున్నా, మహబూబీ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఈఓ కోటయ్య

నేలకొండపల్లి: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాచేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సీఈఓ సత్యాల కోటయ్య సూచించారు. మండలంలోని నాచేపల్లిలో సోమవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.. మద్దతు ధర అందించేందుకు కేంద్రాలను ఏర్పాటు చేశామని ఏ–గ్రేడ్ క్వింటాకు రూ.2,203, కామన్ గ్రేడ్ రకం క్వింటాకు రూ.2,183 ధర అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో చప్పిడి వీరబాబు, బండి నాగలింగేశ్వరరావు, టి.దేవరాజ్, జి.వెంకన్న, నర్సింహారావు పాల్గొన్నారు.

కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాడాలి..



మాట్లాడుతున్న పొనుకుల సుధాకర్

నేలకొండపల్లి: కార్పొరేటీకరణ, కాషాయీకరణ విద్యకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పొనుకుల సుధాకర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం సంఘం డివిజన్ 35వ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. బీజేపీ పదేళ్ల కాలంలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిందని, విద్యా విధానంలోకి మతోన్మాదాన్ని బలవంతంగా నెట్టాలని చూసిందని ఆరోపించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా గాదె వరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా చాపల వెంకటేశ్, ఉపాధ్యక్షులుగా హరీశ్, రాజ్‌కుమార్, తెల్లగొర్ల ప్రవీణ్, ఉమామహేశ్, సహాయ కార్యదర్శులుగా మౌలానా, విష్ణు, దుర్గాభవాని, నజీమాతోపాటు 21 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

పెండింగ్ క్లెయిమ్‌లు పూర్తి చేయండి..



మాట్లాడుతున్న వెంకన్న

ఖమ్మంమయూరిసెంటర్: సంక్షేమ బోర్డులో పెండింగ్‌లో ఉన్న కార్మికుల క్లెయిమ్‌లను సత్వరమే పూర్తి చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం(ఐఎఫ్‌టీయూ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పెరబోయిన వెంకన్న, గోస్ పుల్లయ్య డిమాండ్ చేశారు. ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా అందిస్తున్న సౌకర్యాలు అరకొరగా ఉన్నందున.. ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ పెంచాలని కోరారు. సమావేశంలో నాయకులు ఆడెపు కోటేశ్వరరావు, కోటేశ్వరరావు, లెనిన్, ప్రభాకర్, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న సొసైటీ చైర్మన్ రఘురాం

రఘునాథపాలెం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు సోమవారం నాయకులు అందజేశారు. రఘునాథపాలెంనకు చెందిన తిరుమలకొండ రాంబాబు, చిమ్మపూడికి చెందిన గుండ్ల నారాయణకు చెక్కులు పంపిణీ చేశారు. సొసైటీ చైర్మన్ తాతా రఘురాం, నాయకులు రెంటాల ప్రసాద్, గుడిపూడి రామారావు, బోయన వెంకటనర్సయ్య, తక్కెళ్లపాటి భద్రయ్య, జోనేబోయిన పాపయ్య, మారం కరుణాకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, దొంతు వెంకన్న, నర్సయ్య, శ్రీను, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌యూఐ మండల అధ్యక్షుడిగా దేవ్‌సింగ్



దేవ్‌సింగ్‌కు నియామకపత్రం అందిస్తున్న గోపాల్‌రెడ్డి తదితరులు

కామేపల్లి: ఎన్‌ఎస్‌యూఐ మండల అధ్యక్షుడిగా గరిదేపల్లి గ్రామానికి చెందిన భట్టు దేవ్‌సింగ్ నియమితలయ్యారు. ఆయనకు సోమవారం పాతలింగాలలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి నియామకపత్రం అందజేసి మాట్లాడారు. పార్టీ అభివృద్ధికి యువత పాటుపడాలని, తద్వారా సముచిత స్థానం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కామేపల్లి పీఏసీఎస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబుతో పాటు దమ్మలపాటి సత్యనారాయణ, ధరావత్ రాంజీనాయక్, బోడ రాజేశ్‌నాయక్, బానోత్ మత్రు, గుగులోత్ గోపీ, భట్టు నాను, రమేశ్, రవి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

కూసుమంచి: మండలంలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు మునిగంటి రాములు తండ్రి చిన్న వీరస్వామి ఇటీవల మృతిచెందాడు. సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి, తుమ్మల యుగంధర్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులున్నారు.

తాగునీరు దొరకక అవస్థలు



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో నీరు దొరకక ప్రజలు అవస్థలు పడుతున్నారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఎం.వీరభద్రప్రసాద్ అన్నారు. సోమవారం కేఎంసీ అధికారులకు నీటి సమస్యపై ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడారు. తాగునీటి సరఫరాలో సమయపాలన పాటించడం లేదని, రాత్రి 11 గంటల సమయాన విడుదల చేస్తుండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ఇకనైనా సమయపాలన పాటిస్తూ ప్రజల దాహార్తి తీర్చాలని డిమాండ్ చేశారు. నాయకులు వి.సుధాకర్, దాసరి మధుసూదన్‌రావు, వెంకన్న, నారాయణ, మహేందర్‌సింగ్ పాల్గొన్నారు.